News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :210 | ఖమ్మం | ఆదివారం , సెప్టెంబర్ 14, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వ్యవ'సాయం'పై కీలక సమాలోచనలు

రుణమాఫీ, రైతుభరోసా, పంటల బీమాలపై చర్చ

హైడ్రా చట్టబద్ధతపై ఆర్డినెన్స్‌కు అవకాశం

కులగణన, రేషన్‌కార్డుల జారీకి మార్గదర్శకాల జారీ యోచన

20న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ నెల 20న సచివాలయంలో జరగనుంది. వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, రైతు భరోసా, పంటల బీమా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదంతోపాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను తొలగిస్తుండగా కొందరు అడ్డుకుంటున్నారు. మరికొందరు హైడ్రాకు కూల్చివేతల అధికారమే లేదంటూ

వివరాలు 2లో..



# హైడ్రాపై ఆర్డినెన్స్!

## ఈ నెల 20న కేబినెట్ భేటీలో నిర్ణయం

- చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ
- ఈ నెల 20న కేబినెట్ భేటీలో నిర్ణయం
- ఆర్ఓఆర్2024కు కూడా ఆర్డినెన్స్
- రేషన్ కార్డులు, హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీపై చర్చ
- కులగణన, రైతు భరోసా గైడ్ లైన్స్ విడుదల చేసే చాన్స్
- 200 కొత్త పంచాయతీల ఏర్పాటుకూ ఆమోదం?

కబ్జాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. హైడ్రా ఇప్పటి వరకు జీవో 99 ద్వారా మాత్రమే కొనసాగుతున్నది. హైడ్రా చేపడుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై కోర్టుల్లో కొందరు కేసులు వేశారు. దీంతో భవిష్యత్‌లోనూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం భావిస్తున్నది. కేబినెట్ భేటీలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 20న సాయంత్రం 4 గంటలకు సెక్రటేరియెట్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం జరగనుంది. ఇందులో హైడ్రాతోపాటు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ప్రభుత్వ ఆస్తులు, వారసత్వ సంపదను రక్షించేందుకు రెండున్నర నెలల కింద హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి కబ్జాలపై ముఖ్యంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో కట్టిన అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. హైడ్రా కూడా అంతే వేగంగా కబ్జాల నుంచి ప్రభుత్వ భూములను విడిపిస్తున్నది. హైదరాబాద్

వివరాలు 2లో..

## ఫిరాయింపుల్లో బీఆర్ఎస్‌కు డాక్టరేట్



- 80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా చేర్చుకున్నరు
- దళితులు సీఎల్పీ లీడర్ అయితే ఓర్వలేదు
- అప్పుడు రాజకీయ పునరేకీకరణ అన్నరు కదా
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై మా ప్రభుత్వాన్ని కూలగొడ్తమని బెదిరించిండ్రు
- మా మనోధైర్యం దెబ్బతీస్తె ఊకుంటమా
- బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలె
- కౌశిక్ రెడ్డి ఆంధ్రోళ్లపై మాట్లాడిన వీడియో కేటీఆర్ కు పంపుతం
- హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీసే కుట్రలు సహించం

వివరాలు 2లో..



## గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 25 వేలమందితో బందోబస్తు
- 16, 17 తేదీల్లో నిమజ్జనం ఉండటంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రజలు, అధికారులు సహకరించాలన్న సీవీ ఆనంద్

వివరాలు 2లో..



## ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసే సమయం దగ్గర పడటంతో ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకొనేందుకు భారీగా భక్తులు తరలి వస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పెద్ద సంఖ్యలో గణనాథుడిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటి తెలిపింది. ( సెప్టెంబర్ 14) న దాదాపు నాలుగు లక్షల మంది స్వామిని దర్శించుకున్నారు. ( సెప్టెంబర్ 15) రాత్రి 12 గంటల వరకు మాత్రమే స్వామిదర్శనానికి అనుమతి ఇస్తామన్నారు,

వివరాలు 2లో..

## సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేసున్నారు

- టైగర్ కౌశిక్ భాయ్..
- పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని మెచ్చుకున్న కేటీఆర్
- ఇంటికెళ్లి ఆత్మీయ ఆలింగనం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య ఘర్షణ నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు. హైదరాబాద్ కొండాపూర్ లోని కౌశిక్ ఇంటికి వెళ్లిన ఆయన.. 'టైగర్ కౌశిక్ భాయ్' అంటూ మెచ్చుకుని, ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యేల మీద దాడులకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. "10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి

వివరాలు 2లో..



## మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు సీఐడీ నోటీసులు

వాణిజ్య పన్నుల శాఖలో కుంభకోణం

బోగస్ ఇన్వాయిస్ లతో స్కామ్

కేసులో ఏ5గా సోమేశ్ కుమార్

తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు

వివరాలు 2లో..



## ఉన్నత విద్యారంగాన్ని గాడిలో పెడుతున్నాం



గత సర్కారు నిర్వీర్యం చేసిన ఉన్నత విద్యారంగాన్ని గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి లోకేశ్ శనివారం తెలిపారు. "కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి

వివరాలు 2లో..

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు...

## విచారణకు హాజరైన వైసీపీ ఎమ్మెల్సీలు



- గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యాలయంపై దాడి
- ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలు
- నోటీసులు పంపిన మంగళగిరి పోలీసులు
- విచారణకు హాజరైన తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్

గత ప్రభుత్వం హయాంలో మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలు నేడు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, వైసీపీ నేత దేవినేని అవినాశ్ నేడు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. వారి వెంట న్యాయవాది గవాస్కర్ కూడా ఉన్నారు.

వివరాలు 2లో..

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందన

- హృదయ పూర్వకంగా స్వాగతిస్తున్నట్టు ప్రకటన
- వలసపాలనకు ప్రతిబింబంగా ఉన్న పేరు మార్పు నిర్ణయంపై కేంద్రానికి ప్రశంస
- వలస వారసత్వం ప్రభావం నుంచి భవిష్యత్ తరాలను సంరక్షిస్తుందంటూ వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఏలేరు, బుడమేరు ముంపు పాపం జగన్ దేనని తేలిపోయింది



- నిన్న పిఠాపురం నియోజకవర్గంలో జగన్ పర్యటన
- ఏలేరు ప్రాజెక్టు గురించి ప్రశ్నించిన మీడియా
- జగన్ వివరణపై విమర్శలు గుప్పించిన దేవినేని ఉమా
- ఏలేరు పనులు చేయలేదని జగన్ ఒప్పుకున్నాడని వెల్లడి

వివరాలు 2లో..

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం



- కూలీ చిత్రంలో నటిస్తున్న రజనీకాంత్
- విశాఖలో కంటైనర్ టెర్మినల్ సమీపంలో చిత్రీకరణ
- నౌక వద్ద చెలరేగిన మంటలు
- కూలీ సెట్స్ పై ఆందోళన

దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' ప్రస్తుతం విశాఖపట్నంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమా షూటింగ్ స్పాట్ కు సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

వివరాలు 2లో..

# హైడ్రాపై ఆర్డినెన్స్!

- మొదటి పేజి తరువాయి

పరిసరాల్లోని చెరువులను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నది. ఎన్ కన్వెన్షన్ సహా పలు కబ్జాలను నేలమట్టం చేసింది. అయితే.. హైడ్రాకు చట్టబద్ధత లేదని, దాని చర్యలు కరెక్ట్ కావంటూ కొందరు ఇటీవల కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందుముందు ఎలాంటి లీగల్ ఇష్యూస్ రాకుండా హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ నెల 20 కేబినెట్‌లో ఆర్డినెన్స్ తీసుకురావడంపై కీలకనిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**రైతుభరోసా, రేషన్ కార్డులపైనా..!**

కేబినెట్ భేటీలో హైడ్రాతోపాటు ఆర్ఓఆర్, బీసీ కులగణన, రైతు భరోసా అంశాలపైనా చర్చించనున్నారు. రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్%-%2024)ను చట్టంగా తెచ్చేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఆర్ఓఆర్‌పై నెల రోజుల పాటు ప్రజల నుంచి సలహాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించింది. దీనిపైనా చర్చించి కేబినెట్ ఆమోదం తీసుకునే అవకాశం ఉంది.

కులగణనపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు ఇచ్చే రైతుభరోసా స్కీమ్‌పై కేబినెట్ సమావేశంలో డిస్కస్ చేసే చాన్స్ ఉంది.

వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో దసరా నుంచి రైతుభరోసా నిధులు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. విధివిధానాల కోసం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ అన్ని జిల్లాల్లో పర్యటించి సలహాలు, సూచనలను తీసుకున్నది. వాటి ఖరారుకు కేబినెట్ భేటీలో ఆమోదం తీసుకోనున్నట్లు తెలిసింది.

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను దెబ్బతీశాయి. ఆ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, సాయం కోరుతూ కేబినెట్ భేటీలో తీర్మానం చేయనున్నారు.

కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కేబినెట్ సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు.

ఈ నెల 17 నుంచి గ్రామాల్లో ప్రజాపాలన శిబిరాలు ఏర్పాటు చేసి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ ప్రొఫైల్ కార్డుల ప్రాసెస్ చేపట్టాలని ప్రభుత్వం ముందుగా నిర్ణయించింది. అయితే ఇప్పుడు ఆ రోజు ప్రజాపాలన దినోత్సవం, వినాయక నిమజ్జనం వంటి కార్యక్రమాలు ఉన్నాయి. దీంతో ప్రజాపాలన శిబిరాలను ఎప్పటి నుంచి చేపట్టాలని.. కొత్త రేషన్ కార్డులు, హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీకి ఎలాంటి విధివిధానాలు ఖరారు చేయాలనే దానిపై కేబనెట్‌లో చర్చించనున్నారు.

# వ్యవ'సాయం'పై కీలక సమాలోచనలు

- మొదటి పేజి తరువాయి

కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశంపై మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తమున్న వారికి మాఫీ జరగలేదు. దాంతో వీరికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనికి క్యాబినెట్ ఆమోదం తెలపాలి. పంట పెట్టుబడుల కోసం ప్రభుత్వం రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ప్రవేశపెట్టనుంది. దీని అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ చేపట్టింది. పంటలు వేసిన వారికే సాయం అందిస్తామని ఇప్పటికే వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్నందున వెంటనే పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. దీనిపైనా మంత్రిమండలి చర్చించి నిర్ణయం వెల్లడించనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సీజన్ ముగుస్తున్నందున బీమా అమలు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపైనా స్పష్టత ఇవ్వనున్నారు.

**కులగణనకు మార్గదర్శకాలు...**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులగణన చేపట్టాలని, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు కొత్త పాలకమండలిని నియమించింది. కులగణనకు సంబంధించిన సర్వే మార్గదర్శకాలను మంత్రిమండలి భేటీలో ఆమోదించనుంది.

**రేషన్‌కార్డులపై విధానాలు...**

పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారీలో పారదర్శకతను పెంచడానికి ఇప్పటివరకున్న అర్హతలను సవరించాలనే ప్రతిపాదనపై మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండానే సాధారణ ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను సులభంగా అందించడానికి ఆరోగ్య కార్డుల జారీకి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. విద్యా కమిషన్, రైతు కమిషన్‌లకు ఆమోదంతోపాటు పాలకవర్గాల ఏర్పాటుకు నియమ, నిబంధనలను ఖరారు చేయనుంది.

**వరదలపై కేంద్ర సాయానికి వినతి**

ఇటీవల భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నగరాలు, పట్టణాల్లో ముంపుతో ప్రజలూ భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.పది వేల కోట్లకుపైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేశారు. తెలంగాణకు ఉదారంగా సాయం అందించాలని, విపత్తు నిర్వహణ నిబంధనలకు సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రిమండలిలో తీర్మానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. హైదరాబాద్ ఓఆర్ఆర్‌కు లోపల ఉన్న గ్రామ పంచాయతీలను సమీప పురపాలక సంఘాల్లో విలీనం చేసింది. వీటికి సైతం క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.

## ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారని ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. ( సెప్టెంబర్ 15) సాయంత్రం బడా గణపతి మెడలో వేసిన లక్ష రుద్రాక్షలను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పంచిపెడతామని ఖైరతాబాద్ ఆర్యవైశ్య సంఘం తెలిపింది. ( సెప్టెంబర్ 16) ఉదయం భక్తులను దర్శనానికి అనుమతించమని ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటలకు మహాగణపతి శోభాయాత్రను ప్రారంభిస్తామని తెలిపారు.

## కేసీఆర్, కేటీఆర్ నాలుకలు కూడా కోస్తాం... కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారు

తమ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడితే... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిట్టిన వాళ్ల నాలుకలు కోస్తారని ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కేటీఆరే కాదు ఆయన బాబు కేసీఆర్ నాలుక కూడా కోస్తామని హెచ్చరించారు. రేవంత్ పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో జగ్గారెడ్డి ఈమేరకు స్పందించారు. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ ను చెడగొట్టాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ పై మండిపడ్డారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. పోలీసులు వినాయక నిమజ్జనం బందోబస్తు చూసుకోవాలా? లేక బీఆర్ఎస్ నేతల పంచాయితీ చూసుకోవాలా? అని ప్రశ్నించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల గొడవ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని అన్నారు. హరీశ్ రావు నీకు సిగ్గుందా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రాంతీయతత్వాన్ని ఎందుకు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారని చెప్పారు. అధికారం పోయిన తర్వాత కేటీఆర్ కు, బీఆర్ఎస్ నేతలకు ఏమీ అర్థం కావడం లేదని... అందుకే రోడ్లపై పడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలు మారిన నేతలకు కండువాలు కప్పే సాంప్రదాయం ఉమ్మడి ఏపీలో ఉండేది కాదని... కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఈ సాంప్రదాయానికి తెర లేపారని విమర్శించారు. 2014-18 మధ్య కాలంలో కాంగ్రెస్ కు చెందిన నలుగురు ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పార్టీ మారిన నేతలకు కేసీఆర్ మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయింపులకు కేసీఆర్ ఆద్యుడని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన రోజే రాజకీయాల్లో విలువలు నశించాయని చెప్పారు.

## సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేసున్నారు

- మొదటి పేజి తరువాయి

సీఎం రేవంతే కండువాలు కప్పారు. కానీ హైకోర్టు తీర్పు తర్వాత పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల మీద చర్యలు తప్పవని తెలిసి.. స్వరం మార్చి కొత్త డ్రామాలకు తెరలేపారు. పార్టీ మారానని బహిరంగంగా ప్రకటించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్ చేశారు. నిన్నటి వరకు కాంగ్రెస్ విధానాలు నచ్చి పార్టీ మారానని చెప్పిన ఎమ్మెల్యే గాంధీ.. నేడు పదవి పోతుందని తాను పార్టీ మారలేదని కొత్తరాగం ఎత్తుకున్నారు. దీనిపై ప్రశ్నించిన మా పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద దాడి చేశారు. గేటెడ్ కమ్యూనిటీ గేట్లు బద్దలు కొట్టి, ఫ్యాక్షన్ తరహా చర్యలకు పాల్పడుతున్నా పోలీసులు కళ్లప్పగించి చూశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇలా గూండాగిరి జరుగుతుంటే, శాంతిభద్రతలను పట్టించుకునేసోయి ముఖ్యమంత్రికి లేదు. అసలు రాష్ట్రంలో హోంమంత్రి, ముఖ్యమంత్రి ఉన్నారా?" అని ప్రశ్నించారు.

**డీజీపీ స్పందించకపోతే కోర్టుకెళ్తాం..**

ఎమ్మెల్యే ఇంటి మీదికి గూండాలను పంపించిన హీన చరిత్ర సీఎం రేవంత్ రెడ్డిది అని కేటీఆర్ మండిపడ్డారు. గూండాలను దగ్గరుండి కౌశిక్ రెడ్డి ఇంటికి మీదికి తీసుకొచ్చిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై డీజీపీ స్పందిచకపోతే కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో? చెప్పాలంటూ శేరిలింగంపల్లి ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. "గత పదేండ్లలో ఎప్పుడూ ప్రాంతీయ విభేదాలు రాలేదు. అభివృద్ధి, సంక్షేమం మీదే దృష్టిసారించాం. కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయలేదని హైదరాబాద్ ప్రజలపై సీఎం రేవంత్ కక్ష కట్టారని, అందుకే హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

# పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందన

బ్రిటీష్ వలస పాలన నాటి పేర్లను మార్చే క్రమంలో కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నాడు ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పవన్ ప్రకటించారు. శతాబ్దాల పాటు దేశాన్ని అణచివేసిన వలసపాలనకు ప్రతిబింబంగా ఉన్న పేరును మార్చాలనే నిర్ణయం భారత్ సాధించిన విజయాలను మరింత గౌరవింప చేస్తుందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇది ప్రశంసనీయమైన చర్య అని కొనియాడారు. వలస వారసత్వం ప్రభావం నుంచి భవిష్యత్ తరాలను సంరక్షించడానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని తాను నమ్ముతున్నట్టు పవన్ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

# ఏలేరు, బుడమేరు ముంపు పాపం జగన్ దేనని తేలిపోయింది

నిన్న పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన జగన్ ను మీడియా ఏలేరు ప్రాజెక్టు గురించి ప్రశ్నించింది. కాలువల అభివృద్ధి పనులు చేపట్టాలంటే క్రాప్ హాలిడే ప్రకటించాల్సి ఉంటుందని, పైగా ప్రాజెక్టులో నీరు పూర్తిస్థాయిలో ఉండడంతో రైతులు పంటలు పండించుకుంటారులే అనే ఉద్దేశంతో తాము క్రాప్ హాలిడే ప్రకటించలేదని జగన్ వివరణ ఇచ్చారు. అందువల్లే తమ హయాంలో ఏలేరు పనులు చేపట్టలేకపోయామని చెప్పారు. దీనిపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు స్పందించారు. ఏలేరు, బుడమేరు పాపం జగన్ దేనని తేలిపోయిందని విమర్శించారు. చంద్రబాబు మొదలుపెట్టిన ఏలేరు ఆధునికీకరణ పనులు ఐదేళ్లలో తాము చేయలేదంటూ జగన్ ఒప్పుకున్నారని వెల్లడించారు. పురుషోత్తపట్నం లిఫ్ట్, బుడమేరు ఆధునికీకరణ పనులు సైతం ఆపేశారని ఉమా ఆరోపించారు.

చేసిన పాపం కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు చెప్పడం, ఫేక్ ప్రచారాలు చేయడంలో జగన్ రెడ్డి గోబెల్స్ ను మించిపోయాడని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఐదేళ్లు పట్టించుకోలేదని, చంద్రబాబు బాధితులకు అండగా ఉండడంతో జగన్ ఆందోళన చెందుతున్నాడని ఉమా ట్వీట్ చేశారు.

## మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు సీఐడీ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. సోమేశ్ కుమార్ తో పాటు మరో ముగ్గురు అధికారులకు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. త్వరలోనే వీరి స్టేట్మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ కేసులో ఏ1గా వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉప కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఏ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ ఉండగా... సోమేశ్ కుమార్ ను ఏ5గా సీఐడీ పోలీసులు చేర్చారు.

## గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 25 వేలమందితో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది నిమజ్జనం సందర్భంగా పోలీసులు పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కూడా ఘర్షణలు జరగకుండా, ప్రాణనష్టం జరగకుండా, సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

హైదరాబాద్‌కు చెందిన 15 వేల సిబ్బందితో పాటు బయటి నుంచి మరో 10 వేల మందిని రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో పెద్ద ఎత్తున విగ్రహాల నిమజ్జనం ఉందని, దీంతో ఈ రెండు రోజులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25 వేలమంది పోలీసులు దాదాపు 40 గంటల పాటు పహారా కాస్తారన్నారు. ప్రజలు, అధికారులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

శాఖ బీచ్ రోడ్డులోని కంటైనర్ టెర్మినల్ వద్ద చిత్రీకరణ జరుగుతుండగా... ఓ కార్గో షిప్ లిథియం అయాన్ బ్యాటరీల లోడుతో పోర్టు వద్దకు వచ్చింది. ఆ నౌక వద్ద మంటలు చెలరేగడంతో 'కూలీ' సెట్స్ పై ఆందోళన నెలకొంది. కంటైనర్ టెర్మినల్ కు చాలా దగ్గరగా షూటింగ్ జరుపుతుండడమే అందుకు కారణం. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీస్తున్నారు.

రజనీకాంత్ ప్రధాన పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో... టాలీవుడ్ కింగ్ నాగార్జున 'సైమన్' అనే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే 'కూలీ' చిత్రం నుంచి నాగార్జున లుక్ విడుదల కాగా, రెస్పాన్స్ అదిరిపోయింది. 'కూలీ' చిత్రంలో శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు నటిస్తున్నారు.

## ఫిరాయింపుల్లో బీఆర్ఎస్‌కు డాక్టరేట్

పార్టీ ఫిరాయింపుల్లో బీఆర్ఎస్ డాక్టరేట్ చేసిందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షాన్ని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒక దళితుడు సీఎల్పీ నేతల అయితే ఓర్చులేకే కేసీఆర్ ఫిరాయింపులను ప్రోత్సహించారని అన్నారు. అప్పుడు రాజకీయ పునరేకీకరణ అంటూ కొత్త భాష్యం చెప్పారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ ను జ్యోతిబాఫూలే ప్రజాభవన్ గా మార్చామని, ముళ్ల కంచెలు తొలగించామని, ప్రజాస్వామ్యయుత పాలన అందిస్తున్నామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసుకోనే అవకాశం ఇచ్చామని, కాళేశ్వరం సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎలాంటి ఆటంకం కలిగించలేదని అన్నారు. వీటికి ఆకర్షితులై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు. ఇప్పుడు తమ పార్టీలో చేరుతున్న వారిపై బురద చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఆంధ్ర ప్రాంతం వారిని రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఆంధ్రోళ్లపై ఆయన మాట్లడిన వీడియోను కేటీఆర్ కు పంపుతానని పొన్నం చెప్పారు. పాడి కౌశిక్ రెడ్డి చీర, గాజులు పంపి అవమానించారని అన్నారు. కేసీఆర్ కూడా ఆంధ్రా ప్రాంతం వారికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. 'మాది బిర్యానీ.. మీది పెండ అని అనలేదా... ' అంటూ గుర్తు చేశారు. కలహాలు సృష్టించి హైదరాబాద్ ఇమేజ్ ను దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల ఇండ్లపై దాడులు మంచి సంస్కృతి కాదని అన్నారు. కాంగ్రెస్ టాలెంటెడ్ పార్టీ అని, ఎవరూ చెప్పాల్సిన అవరం లేదని అన్నారు. పదేండ్లు పాలించిన వాళ్లు పది నెలలు కూడా ఓపిక పట్టడం లేదని, దానినే అసహనం అంటారని అన్నారు. సమావేశంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కార్యాలయంపై దాడి కేసు...

## విచారణకు హాజరైన వైసీపీ ఎమ్మెల్సీలు

- మొదటి పేజి తరువాయి

గత మూడు గంటలుగా విచారణ కొనసాగుతోంది.

పోలీసులు అన్ని కోణాల్లో వారిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, పోలీసులు ఏం అడిగినా, వైసీపీ నేతల నుంచి తెలియదంటూ సమాధానాలు వస్తున్నట్టు సమాచారం. ఓవైపు మంగళగిరి రూరల్ పీఎస్ లో విచారణ జరుగుతుండగా... స్టేషన్ బయట వైసీపీ నేతల అనుచరులు వేచిచూస్తున్నారు.

## ఉన్నత విద్యారంగాన్ని గాడిలో పెడుతున్నాం

- మొదటి పేజి తరువాయి

వైకాపా పాలకులు రాక్షసానందం పొందారు. ఈ షయాన్ని అక్కడి ఉద్యోగులు నా దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రూ.2.86 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చాం" అని వెల్లడించారు.

**క్రీడాకారుడికి లోకేశ్ రూ.3 లక్షల సాయం**

మంగళగిరి నియోజకవర్గానికి చెందిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చరణ్‌నాయక్‌కు మంత్రి నారా లోకేశ్ రూ.3 లక్షల సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య తదితరులు చరణ్‌నాయక్‌కు శనివారం అందజేశారు.

# ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి ఆవరణలోని గణనాధునికి పూజా కార్యక్రమం

- అనంతరం అన్నప్రసాదం( అన్నదానం) కార్యక్రమం
- జీ. వసంతారావు, సతీష్ కుమార్ దంపతులు మరియు ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో



సి కే న్యూస్ : షాద్ నగర్ : షాద్ నగర్ మున్సిపాలిటీలోని రెండోవార్డ్ ఆఫీసర్స్ కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి ఆవరణలోనీ శ్రీ గణనాధునికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం జీ. వసంతారావు, సతీష్ కుమార్ దంపతులు మరియు ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం( అన్నదానం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండోవార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు, చెట్ల వెంకటేష్, చెట్ల శంకర్, రాక్యాల ఈశ్వర్,శ్రీనివాస్, కుమ్మరి రాజు,బోడంపాటి తిరుపతి గౌడ్, రాము గౌడ్, రవి సార్, శ్రీనివాసచారి, గుడ్డు యాదవ్, నరేందర్ రెడ్డి, జుట్టు రాజు, జుట్టు అనిల్, జుట్టు నరసింహులు,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ గౌడ్, రాజా వర్ధన్ రెడ్డి, విశ్వనాథం, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి కృష్ణ,సునీల్ రెడ్డి, మరియు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం నాయకులను అడ్డుకోవడం హేయమైన చర్య.

- సీ పి ఐ ( ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,ఈ నేల 05న రఘనాధపాలేం, కరకగూడెం మధ్య అటవీ ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్ కౌటర్ పై నిజ నిర్ధారణకు వేళ్తున్న తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శు లు గడ్డం లక్ష్మణ్, నారాయణరావు లతో పాటు సహాయ కార్యదర్శి కుమార స్వామి, సారంగపాణి, రాంపేట రంజిత్, జయత్, వినోద్ లను మణుగూరు దగ్గర్లో అడ్డుకోని అశ్వపురం పోలీస్ స్టేషన్ లో నిర్బందిచాడన్ని సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండిస్తున్నాట్లు జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా తెలిపారు.

బహుళ జాతి కంపెనీలకు ఏజెంట్లుగా మారిన పాలకులు వారి పాద సేవలో ఈ దేశ సహజ సంపదను అప్పగించేదుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై ఏక పక్ష దాడి మొదలు పెట్టారు. అందులో భాగంగా వివిధ రాష్ట్రలతో పాటు మన రాష్ట్రంలో కూడ బూటకపు ఎన్ కౌటర్ లు జరుగుతున్నాయి. అదులో ఒకటైనా కరకగూడెం, రఘనాధపాలేం బూటకపు ఎన్ కౌటర్. ఈ ఎన్ కౌటర్ పై వాస్తవ విషయాలు సమాజనికి తెలియజేయుటకు నిజనిర్ధారణ కు వేళ్తున్న పౌర హక్కుల సంఘం వారిని అడ్డుకోవడం హేయమైనా చర్య. అప్రజాస్వామిక చర్య కూడ. తక్షణమే వారిని విడిచిపెట్టి నిజనిర్ధారణకు అనుమతి ఇవ్వలని డిమాండ్ చేస్తున్నాం. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అన్నలారా మీరు ఎక్కడ ఉన్నారని గగ్గోలు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి నేడు ప్రజలకు 7వ గ్యారంటీ గా నిర్బంధాలను అమలు చేస్తున్నాడని ఇదే విధానాలు కొనసాగితే ప్రజా వ్యతిరేక పాలనా అవుతుందని తక్షణమే రాష్ట్రంలో ప్రజాపాలనను అందించాలని వారు తెలిపారు.


# ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్లో ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన ఈలప్రోలు లక్ష్మణరావు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఈలప్రోలు లక్ష్మణ రావు, నిరుపేద కుటుంబంలో లో పుట్టి 1989లో పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా రిక్రూట్ అయ్యి మొదటి పోస్టింగ్ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన కరకగూడెం పోలీస్ స్టేషన్ లో పనిచేసి అక్కడనుండి, వైరా, యి ఆర్ పురం, సత్తుపల్లి,వాజేడు, కొనిజర్ల, వేంసూరు, కొత్తగూడెం, వివిధపోలీస్ స్టేషన్లో, సాధారణ డ్యూటీలు, ట్రాఫిక్ ఐడిపార్టీ డ్యూటీలు నిర్వహిస్తూ... ప్రస్తుతం కొత్తగూడెం ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా రాణించి, డిపార్ట్మెంట్ కి మరియు ప్రజలకు విశిష్ట సేవలు అందించి, పై అధికారుల ప్రశంసలు అందుకుంటూ ఉత్తమ సేవా పథకం పొంది ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్లో ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందినటువంటి అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఈలప్రోలు లక్ష్మణరావు మా గ్రామం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



సి కే న్యూస్ :సెప్టెంబర్ 14:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా పలువురు భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాల నిర్మిణం కోరకు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన భద్రాచలం ఎమ్మెల్యే.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. చర్ల మండలం దేవరపల్లి గ్రామం పంచాయతీ రాళ్ళగూడెం గ్రామంలో 450 కుటుంబాలు నివసిస్తున్నారు. వారి పిల్లలు చదువుకోవడానికి పాఠశాల లేక ఇబ్బందుల పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకు వచ్చారు. ప్రతిరోజు నాలుగు కిలో మీటర్లు దూరంలో ఉన్న పర్ణశాల వెళ్లి చదువుకుంటున్నారు. రహదారి కూడా సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం ఇచ్చే రాళ్ల గూడెం గ్రామంలో స్కూల్ నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి చేస్తానని హామీ ఇచ్చారు...

# సంగేం గ్రామంలో అంబేద్కర్ కాలనీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

- హాజరైన కాంగ్రెస్ నాయకుడు తాండ్ర శ్రావణ్ రెడ్డి, యేన్నం భూపాల్ రెడ్డి, మట్ట చంద్రమౌళి, సంగేమ్ మాజీ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ బూర యాదగిరి
- అన్నదానం చేసిన వారు మాజీ వార్డ్ మెంబర్ పోరంల్ల రామచంద్రయ్య





రంగారెడ్డి జిల్లా కేశంపేట్ సీ కే న్యూస్ : సంగెం గ్రామంలో అంబేద్కర్ కాలనీ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించిన మాజీ వార్డ్ మెంబర్ పోరంల్ల రామచంద్రయ్య. అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదాని ప్రతి ఒక్కరిపై విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అర్జున్, కిష్టయ్య,రామచంద్రయ్య, వినాయక యూత్ సభ్యులు బూర్గుల నరేష్, మహిపాల్, అరుణ్,నవీన్, అమర్,శ్రీశైలం, స్వామి,ప్రకాష్, శ్రీకాంత్,శివప్రసాద్ మై లింగం, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం.

- పండుగ ఉత్సవాలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- గణేష్ మంటపాల ను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇది భారత పౌరులుగా మనం గర్వించదగ్గ విషయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు శనివారం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని మంటపాలు సందర్శించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు, సోదరభావాన్ని పెంపొందించేందుకు వేదికలుగా నిలుస్తున్నాయ న్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ దేశంలో జరుపు కోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరికి ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఆనవాయితీని భవిష్యత్తు లో మరింత ఉత్సహంగా నిర్వహించాలని సూచించారు. మంటపాలవద్ద పారిశుద్ధ్య సమస్య, విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉత్సవ కమిటీల భాద్యులు కూనంనేనిని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, పోలమూరి శ్రీనివాస్, రాంజి, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, సుగుణ, పిడుగు శ్రీనివాస్, నేరెల్ల సమైక్య, లగడపాటి రమేష్, పి.సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, దాసరి శ్రీనివాస్, నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బొజ్జ గణపయ్యను దర్శించుకున్న తాజా మాజీ ఎంపిటిసి దంపతులు



చేగుంట సెప్టెంబర్ 15 ( సీ కే )చేగుంట మండలపట్టణ కేంద్రలో శ్రీ విఘ్నేశ్వర గణ పయ్యకు పూజలు నిర్వహించిన చేగుంట ఎంపీటీసీ దంపతు భక్తి శ్రద్దలతో 11 రోజులు పూజలు. నిర్వహిస్తూ చేగుంట మరియు చేగుంట మండల ప్రజలు ఆయుఆరోగ్యాలతో ఉండాలని వారు పూజ నిర్వహించారు

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చటాన్ పల్లి బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కలసి గురుకుల పాఠశాల లో ఉన్న సమస్యల పై మెమోరాండం సమర్పించారు

- ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి గురుకుల పాఠశాల లపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు
- గురుకుల పాఠశాలనుమరమ్మతులు చేయిస్తాం
- విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం
- ప్రభుత్వ రంగసంస్థల చేర్మెన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ



సి కే న్యూస్ : సెప్టెంబర్ 14 :రంగారెడ్డి జిల్లా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాటశాల ఆర్ సి ఓ యాదయ్య గౌడ్,చటాన్ పల్లి బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు కలసి గురుకుల పాఠశాల లో ఉన్న సమస్యల పై మెమోరాండం సమర్పించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టి కి తీసుకెళ్లగా విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తామని దాని విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు 57వ వర్ధంతి

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సి కే న్యూస్ : సెప్టెంబర్ 14:హైదరాబాదు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారి 57 వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు షాద్ నగర్ నియోజకవర్గం పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు,గొప్ప రాజనీతిజ్ఞుడు, ధీరోదాత్తుడు, సీతారాం ఏచూరి.

**కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో వక్తలు.**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ లు**




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,కమ్యూనిస్టు యోధున్ని, గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి ధీరోదాత్తుడు ని కోల్పోయామని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్ లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి. అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుండి వామపక్ష భావాల పై మొగ్గుచూపి మార్క్సిస్టు ఉద్యమంలోకి వచ్చి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై . 2005 నుంచి 2017 వరకు ఉత్తమ పార్ల మెంటేరియన్ గా పార్లమెంటులో ఉన్నారని అన్నారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమాన్ని అనేక ఆటంకాలను అధిగమించి ముందుకు తీసుకుపోయారని అన్నారు. దేశ రాజకీయాలలో సెక్యులరిజం కాపాడేందుకు విశేషమైన కృషి చేశారని అన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో, కామన్ మినిమం ప్రోగ్రాం తయారుచేసి బడుగు బలహీన వర్గాల ఎజెండాను రాజకీయ ఎజెండాగా మార్చిన మహానేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. తన మేధోశక్తి తో దేశ రాజకీయాలలో ఒక చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతర్జాతీయ రాజకీయాలలో తనదైన శైలి ప్రదర్శించారని, క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ కాస్ట్రోతో నిరంతరం చర్చలు చేసేవారని అన్నారు. ఆదర్శవంతమైన జీవనాన్ని సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సాగిన ధీరోదాత్తుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి .నర్సారెడ్డి వందన సమర్పణ చేశారు. ముందుగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటా పటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు.సంతాప సభలో డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, టీజేఎస్ నాయకులు తిప్పన సిద్ధులు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, సిపిఐ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, టి వెంకటేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ మెహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి కొడాలి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ నాయకులు ఏ .సునీల్ కుమార్,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామలింగేశ్వర రావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం వి ప్రసాద్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప, కొండ రెడ్డి సంఘం జాతీయ నాయకులు ముర్ల రమేష్,లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ చైర్మన్ సాయి సూర్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసి సమితి నాయకులు పూనం వీరభద్రం, రవి వర్మ, కృష్ణ, సిటీ కేబుల్ అధినేత కోడూరు సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు ఏ వెంకటేశ్వర్లు, విజయ్ మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పౌల్ రాజ్, మైనారిటీ నాయకులు మునాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్, బాలాజీ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి జీవనజ్యోతి నాగరాజు శ్రీను లక్ష్మణ్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

## కేటీపీఎస్ లోని బూడిదను తరలించుటకు దరఖాస్తులు ఆహ్వానం.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14, 2024 -25 సంవత్సరమునకు గాను కేటీపీఎస్ 5,6,7, పాల్వంచ కాలుష్య ప్రభావిత ప్రాంత (కరక వాగు, పునుకుల, పుల్లయిగూడెం మరియు సూరారం) గిరిజన ప్రజలకు తెలియజేయునది ఏమనగా కేటీపీఎస్ నుండి వెలువడుతున్న బూడిదను (యాష్) తరలించుటకు అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావున అట్టి కేటీపీఎస్ 5,6,7, నుండి వెలువడుతున్న బూడిదను (యాష్) తరలించుటకు ఉత్సాహవంతులైన (కేటీపీఎస్ వారి నియమ నిబంధనలకు లోబడి) గిరిజన కాలుష్య ప్రభావిత ప్రాంత (కరక వాగు, పునుకుల, పుల్లాయిగూడెం, సూరారం) గిరిజన అభ్యర్థుల నుండి ఈ నెల 25 సాయంత్రం 5 గంటల వరకు భద్రాచలం మరియు కేటీపీఎస్ పాల్వంచ వారి ఆఫీసులో అన్ని పని దినములలో రూపొందించబడిన దరఖాస్తు ఫారంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలుపుతూ, దరఖాస్తు ఫారం కేటీపీఎస్ పాల్వంచ మరియు ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు పొందగలరని ఆయన కోరారు. ఇతర వివరముల కొరకు కేటీపీఎస్ పాల్వంచ 9490612556, 9490612557, ఐటీడీఏ భద్రాచలం 9441507135 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.



- ఎస్పీ రోహిత్ రాజు.
- "డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ,బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ.2,61,62,175/- (రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు పాల్గొన్న అధికారులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి

- పద్మశాలి మండలి ఆధ్వర్యంలో అన్నదానం





చేగుంట సెప్టెంబర్ 14 (సీ కే) చేగుంట మండల కేంద్రంలో శనివారం నాడు వినాయక నవరాత్రి ఉత్సవాల.భాగంగా చేగుంట పద్మశాలి సంఘం గణేష్ మండలి వద్ద శనివారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలి సభ్యులు సామూహికంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సంవత్సరం అంతా సుఖ గీత సంతోషాలతో ఉండాలన్నారు. రైతులకు అధికంగా పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని ఆ గణనాథుడి ఆశీస్సులు రైతులపై ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, పద్మశాలి మండలి సభ్యులు, మేకల జయరాములు, మేకల రవి మేకల చక్రపాణి, పంచాక్షరి, మేకల నాగరాజు, పుట్ట మహేష్, డిష్ రాజు,సతీష్ భూపాల్ రెడ్డి,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు..

## 500 రూ ..కే గ్యాస్ సబ్సిడీ ధ్రువపత్రాల పంపిణీ ప్రారంభించిన 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,11వ వార్డులోని లబ్ధిదారులందరూ రేషన్ షాప్ నెంబర్ 17 ,18, 26 సంబంధించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం మంజూరు పత్రాలను కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆర్ పి జానకి, ఆర్పి కావేరిలు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని వారి వద్ద నుండి ధ్రువపత్రాలు పొందాలని తెలుపుతున్నాను. గ్యాస్ సబ్సిడీ రానటువంటి వినియోగదారులు ఆధ్రువపత్రంలో ఉన్న గ్యాస్ సంబంధిత నెంబర్కు ఫోన్ చేసి దాని వివరాలు తెలుసుకొని 500 రూపాయలకె గ్యాస్ సబ్సిడీ పొందాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లిడాక్రా ఆర్పీలు జానకి, కావేరి, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, వార్డు పెద్దలు చందర్, మూడు రమేష్, రాంప్రసాద్, తుత్తు, బాలు, శ్రీను మాస్, రాజేష్, సూర్య, భాస్కర్, రామకృష్ణ, వంశి, నిఖిల్, యుగేందర్, ఆయా మీనా, కొమరమ్మ, ఈశ్వరి, మహిళలు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల చిన్నారులు తల్లిదండ్రుల కు దూరంగా ఉంటూ ఒకరినొకరు ఆనందాన్ని పంచుకుంటున్నారు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,
చెవిటి, మూగ, వికలాంగుల చిన్నారులు తల్లిదండ్రుల కు దూరంగా ఉంటూ ఒకరినొకరు ఆనందాన్ని పంచుకుంటూ వికాసం పాఠశాలలో చదువుకోవడం చాలా సంతోషకరమని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సతీమణి మనీషా సంతోషం వ్యక్తం చేశారు.
శుక్రవారం రాత్రి ఐటీడీఏ కార్యాలయంలోని నివాస గృహాలలో మహాగణపతి నవరాత్రి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సంతర్పణ (అన్నదానం) కార్యక్రమంలో దంపతులు ఇద్దరూ పాల్గొని భక్తులకు ప్రసాదం అందించిన అనంతరం ఆరోజు రాత్రి భద్రాచలంలోని వికాసం పాఠశాలలో చదువుతున్న చెవిటి మూగ వికలాంగుల చిన్నారుల వికాసం పాఠశాలను సందర్శించి వారికి సంతర్పణ అన్న ప్రసాదాలు అందించి పిల్లలతో సరదాగా గడిపారు. పాఠశాలలో చిన్నారులకు హియరింగ్ ఎయిడ్ ఉపాధ్యాయ నిలు బోధించే విధానాన్ని మరియు స్పీచ్ ట్రైనర్ ద్వారా విద్యార్థుల మాటలు ఇచ్చే విధానాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చెవిటి మూగ వికలాంగుల చిన్నారులు తమకు ఇది కావాలని అడగలేరని వారిని మీరే తల్లిదండ్రులుగా భావించి వారికి అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల సైగల ద్వారా చిన్నారుల నాట్యాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ, నెలకు ఒకసారి తప్పనిసరిగా వికాసం పాఠశాలను సందర్శిస్తానని, పిల్లల యొక్క మంచి చెడ్డలు తెలుసుకొని వారితో ఉండడానికి సమయం కేటాయిస్తానని ఆమె ప్రిన్సిపాల్ కు, పిల్లలకు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వికాసం పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి, ఉపాధ్యాయినీలు ప్రియాంక, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర ఉద్యమ సారథి హిందీ....!

డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ నందు శనివారం హిందీ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో జరిగిన హిందీ దినోత్సవ వేడుక కార్యక్రమానికి ఈ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ హిందీ భాష యొక్క గొప్పతనాన్ని వర్ణిస్తూ, హిందీ నేర్చుకోవడం వల్ల ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆమె తెలియజేశారు. అనంతరం హిందీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి. అరుణ కుమారి మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో హిందీ పాత్ర మరియు జాతీయ సమైక్యతకు హిందీ భాషతోనే సాధ్యమైనది అని అన్నారు. భారతదేశ భాషలలో హిందీ భాష అత్యంత ప్రాచీనమైనదని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా హిందీ భాష నేర్చుకోవటంతో దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాలలో ఉద్యోగాలు పొందేందుకు సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ హిందీ భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కామేశ్వరరావు డాక్టర్ స్వరూప రాణి అధ్యాపకులు డా. ఏ. వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాస్, కె. రాంబాబు, పి. శ్రీనివాస్, శ్రీదేవి, విమల, లీలా సౌమ్య తదితరులు పాల్గొన్నారు. హిందీ అధ్యాపకులు షెహనాజ్ ఖాన్ వందన సమర్పణ తో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

# తాతయ్య అడుగుజాడల్లో......!

- మొదటి ఉపన్యాసంలోనే ఆకట్టుకున్న మాగంటి సాయి సూర్య.
- సీతారాం ఏచూరి సంతాప సభలో ప్రసంగించిన సాయి సూర్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**
విద్యావేత్తగా సంఘ సేవకునిగా ఆధ్యాత్మిక ధర్మకర్తగా తెలుగు భాష పండితుడిగా ఏజెన్సీ ప్రాంత ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితులైన మాగంటి సూర్యం అభ్యుదయ భావ కవి గ కవులను కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ ప్రాంత కళాకారులలో దాగి ఉన్న కలను బయట ప్రపంచానికి తెలిసే విధంగా ప్రోత్సహిస్తూ అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటువంటి మాగంటి సూర్యం అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనలోనే కొనసాగుతున్న మనవడు మాగంటి సాయి సూర్య సైతం తెలుగు భాష పై అత్యంత ప్రావీణ్యంతో పాల్గొన్న మొదటి వేదిక పైనే తనలో దాగి ఉన్న కవిని పరిచయం చేస్తూ మొదటి ఉపన్యాసం తోనే అందరి ప్రశంసలు మాగంటి సాయి సూర్య అందుకున్నారు. శనివారం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొన్న మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన సీతారాం ఏచూరి కి లాల్ సలాం తెలియజేస్తూ పుట్టుక నీది చావు నీది మధ్యలో జీవితమంతా ప్రజలది అంటూ కవితను ఉచరిస్తూ కఠినమైన పదాలను సరళంగా పలుకుతూ మాట్లాడిన ఉపన్యాసం పట్ల వేదిక అలంకరించిన ప్రముఖులు మాగంటి సాయి సూర్య ని ప్రత్యేకంగా అభినందించారు. తన తాత ఆశయ సాధనను పరిపూర్ణం చేసే లక్ష్యంతో విద్యారంగంలోని కొనసాగుతూ ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ కార్పొరేట్ విద్య అందించాలని పట్టణంలోని తాతగూడ సెంటర్ నందు ఉన్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ఆధునికరించి సామాన్య విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు కో డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మాగంటి సాయి సూర్య చిన్న వయసు నుండే తన తాత సూర్యం సూచనలతో ఆయన అభిరుచి కి తగ్గట్టుగా కవితలు కవులు కళాకారులను అనుకరిస్తూ తెలుగు భాష పై పట్టును సాధిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. అతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ లో ఉపన్యసించటమే కాకుండా అందరి ప్రశంసలు అందుకున్న మాగంటి సాయి సూర్య భవిష్యత్తులో తన తాతగారి పేరు కచ్చితంగా నిలబెడతారని అతని మొదటి ఉపన్యాసం విన్న రాజకీయ నాయకులు అభ్యుదయ భావ వాదులు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన పైడాకుల అశోక్ కుమార్



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ( చల్వాయి ) ఫ్రూట్ ఫారం గ్రామం లో ఇటీవలే మృతి చెందిన 5గురి బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ దనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న మృతుల కుటుంబాలకు 15000/- రూపాయలు ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకులతో అందజేశారు . కష్టకాలం లో ఉన్నటువంటి వారికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ,సీతక్క, అశోక్ అన్న , అండగా ఉంటారని అన్నారు ..ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి. ములుగు జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి ,మాజీ ఎంపీటీసీ గుండె బోయిన నాగ లక్ష్మీ - అనీల్ యాదవ్, హనుమత్ మరియు తదితరులు పాల్గొన్నారు

# కూనంనేని ప్రత్యేక కృషితో చెరువులకు మహర్దశ.

- సింగభూపాలెం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.8.50 కోట్లు మంజూరు.
- చింతలచెరువు ఆధునీకరణకు మరో రూ.కోటి మంజూరు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని రెండు చెరువులకు అభివృద్ధి నిధులు మంజురైయ్యాయి. గతపాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక శిధిలమై కృంగిపోయి ప్రమాదకర పరిస్థితికి చేరిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు ప్రాజెక్టుకు అభివృద్ధికి, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని పలుమార్లు సంప్రదించి వత్తిడి చేసిఫలితంగా వెతికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబందించిన వివరాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం వెల్లడించారు. సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కట్ట అభివృద్ధితో పాటు సుందరీకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8.50 కోట్లు, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతలచెరువు ఆధునీకరణ, కట్ట అభివృద్ధికి రూ.కోటి మంజూరి లభించిందని కూనంనేని తెలిపారు. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, ఫలితంగా సింగభూపాలెం చెరువు నీటి వృధా అరికట్టడమేకాకుండా నీటి సామర్థ్యం పెరిగి చెరువు పరివాహక రైతులకు మేలుజగురుతుందని తెలిపారు. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం చింతల చెరువుతో ప్రతియేటా సమీప ప్రాంతాలకు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని కూనంనేని తెలిపారు.

# ఈ దేశ మూల వాసుల పైన వలస వాదుల దాడి అత్యంత హేయమైన చర్య..

- "ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి."
- "లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలి.."
- "ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహిళతో భారీ ర్యాలీ.."
- "ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలంటు హెూరెత్తిన నినాదాలు.."




**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి జరిపిన నిందితుడిని కఠినంగా శిక్షించి, ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఇటీవల ఆదివాసీ మహిళపై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ.. వెంకటాపురం మండల కేంద్రంలో ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ వీర మహిళలు పూల మాలలు వేసి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మానవ హారం నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ గా వెళ్లి అనంతరం ఏ ఎస్సై రామచందర్ నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. షేక్ ముగ్దూం పైన కేసు నమోదు చేయాలని కోరారు. ఆదివాసీ గూడెల్లో మహిళలకు రక్షణ కరువైందని , మహిళపై దాడి జరిగిన వారం రోజుల తర్వాత జైనూర్లో ఘర్షణ జరిగితే ప్రభుత్వం అమాయకులు అయిన ఆదివాసీల పైన కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ మహిళల పైన ఇలాంటి పైశాసిక ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ దేశ ములవాసుల పైన ముప్పేట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి ఎటువంటి హాని చేయని ఆదివాసీల పైన దాడులు జరుగుతూ ఉండడం దుర్దృష్ట కరం అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లోని చెంచు తెగకు చెందిన ఆదివాసీ మహిళను వారం రోజుల పాటు హత్యాచారం చేసి ఆమె రహస్య ప్రదేశాలలో గాయాలు చేశారని అన్నారు. ఈశ్వరమ్మ పైన హత్యాచారం చేసి దాడులు చేసిన దోషుల జాడ లేదన్నారు. తొమ్మిది నెలల పాలనలో 1900 వందల కేసులు రాష్ట్రంలో నమోదు కావడం దిగ్భ్రాంతి గురి చేస్తోందన్నారు. ఈ దేశంలో జంతువులకు ఉన్న విలువ ఆదివాసీలకు లేదన్నారు. మహారాష్ట్ర లోని నంద భాయి అనే బిల్లు తెగకు చెందిన ఆదివాసీ మహిళను గిరిజనేతరుడు హత్యాచారం చేసిన కేసులో దేశ అత్యున్నత న్యాయ స్థానం ఈ దేశ మూల వాసుల పైన దాడి చేస్తే సహించేది లేదని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశానికి వలస వచ్చిన గిరిజనేతరులు మూల వాసుల పైన దాడులు చేయడం హేమైన చర్య అని కోర్టు స్పష్టం చేసిందన్నారు. నేడు గిరిజన ప్రాంతాల్లోకి వచ్చిన వలస గిరిజనేతరుల కారణంగానే ఆదివాసీల ఉనికికి ప్రమాదం సంభవిస్తున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో ఉన్న అక్రమ వలస దారులను ప్రభుత్వం తక్షణమే పంపించాలి .షెడ్యూల్డు ప్రాంతాల్లో ఆదివాసీల మాన,ప్రాణాలకు ఎటువంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు అనేకం జరిగే అవకాశం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్న వలస గిరిజనేతరుల నుండి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైనూరు ఘటనలో ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. దేశం లో ఇలాంటి ఘటనలు ఉన్నత వర్గాల వారికి జరిగితే బుద్ధి జీవులు, స్వచ్ఛంద సేవా సంస్థలు తీవ్రంగా ఖండించే వారని అన్నారు. ఆదివాసీ మహిళా కాబట్టే పైన తెల్పిన వర్గాల వారు స్పందించ లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో మణిపూర్ లాంటి ఘటనలు అనేకం జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మండలం లోని మహిళలు భారీగా పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మోడెం నాగరాజు, మడకం రవి, రాజేష్, మహేష్, యెట్టి ఝాన్సి, నారాయణమ్మ, సురేందర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘాల నాయకుల అక్రమ అరెస్టుల ను ఖండిస్తున్నాం.

- కొత్తగూడెంలో ప్లే కార్డు, నోటికి నల్ల రిబ్బన్లతో నిరసన.
- ప్రశ్నించే గొంతుకులను, కలలను కాపాడుకుందాం సిఎల్సి నేత ఉపేందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**
కరకగూడెం రఘునాద పాలెం దగ్గర జరిగిన 6 గురు మావోయిస్టుల బూటకపు ఎన్కౌంటర్ పై నిజం నిర్ధారణకు పోతున్న పౌర హక్కుల సంఘం సిఎల్సి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ లక్ష్మణ్ నారాయణరావుల తో పాటు మరో 13 మందిని అక్రమంగా శనివారం అరెస్టు చేసి అశ్వపురం స్టేషన్ కు తరలించి ఎవరిని కలవనివ్వకుండా గేట్లకు తాళాలు వేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పౌర హక్కుల సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లికొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ప్రదర్శన నిర్వహించి ప్లే కార్డులతో నూటికి నల్ల రిబ్బన్లు ధరించి నినాదాలు చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర హక్కుల సంఘం సి ఎల్ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యస్.ఉపేందర్ రావు మాట్లాడుతూ బూటకపు ఎన్ కౌంటర్లపై పౌర హక్కుల సంఘం ఎన్నో ఏళ్లుగా నిజనిర్ధారణలు చేస్తూ ఉందని చేసి శిక్షలు ఏపించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఇంతవరకు నిజ నిర్ధారణకు ఫోనీవ్వకుండా ఏ రాజ్యం ఆపలేదని కానీ ఈరోజు పోలీసులు మణుగూరులో సీఎల్సీ బృందాన్ని ఆపి నిర్బంధించడాన్ని ఏమి గుర్తిస్తుందో ఇక్కడ అర్థం చేసుకోవాలని మేధావి వర్గానికి,ప్రజలకు, ప్రజా స్వామ్యవాదులకు ఆయన తెలియజేశారు. దొరల పరిపాలన నియంత అని చెప్పిన కేసీఆర్ కూడా నిజనిర్ధారణ కమిటీ పౌర సంఘాలను స్వేచ్ఛగా వదిలేశాడని నిజనిర్ధారణ చేసినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన ప్రజల పాలన అంటూనే మరోపక్క పౌర హక్కుల సంఘాలను ప్రశ్నించే గొంతుకులను, మీడియా వారిని అక్రమ అరెస్టులతో బెదిరింపులతో ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు. నిజానికి కరకగూడెం దగ్గర జరిగిన ఎన్కౌంటర్ పోలీసు బూటకపు ఎన్కౌంటర్ అని బూటకపు ఎన్కౌంటర్ లన్ని పోలీసు హత్య లేనని పౌర హక్కుల సంఘం మేం తెలియజేస్తున్నాం. బస్సులో పోతున్నావ్ అటువంటి పౌరా హక్కుల సంఘం నాయకులను వెంబడించి వెంటాడి పట్టుకొని అశ్వాపురం తరలించడం నిర్బంధించడం పోయినటువంటి నాయకులని కలవనివ్వకుండా చేయడం మీడియా మిత్రులను కూడా రానివ్వకుండా చేయడం అంటే ఎంత దుర్మార్గపు చర్యలు అర్థమవుతుంది. 30 నక్సల్స్ బాధిత కుటుంబాలను తీసుకొచ్చి పోరాక సంఘంలోనే గెరవు చేపించడం లో పోలీసులు ఎంత చురుకైన పాత్ర పోషిస్తున్నారు ఏడవ గ్యారెంటీ ఎటువైపు పెడుతుందో 1974 ఎమర్జెన్సీ నీ గుర్తు చేస్తున్నారో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఏందిరా మా రాజ్యం అంటే అందరూ స్వతంత్ర రాజ్యం అనుకున్నారు కానీ ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రాజ్యం అని మరల తిరిగి చూపించారని ఆయన గుర్తు చేశారు.దీన్నిబట్టి చూస్తే కరకగూడెం ఎన్కౌంటర్ బూటకం కౌంటర్ అని నిర్ధారణ అవుతుంది. అక్రమంగా అరెస్టు చేసిన పౌర హక్కుల బృందాన్ని తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జే.సీతారామయ్య,గౌని నాగేశ్వరరావు,బి సురేష్,ఉపేందర్ అలీముద్దీన్,మారుతి రావు పాల్గొన్నారు.

# వరదలతో ప్రాణనష్టం జరగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న చర్యలు భేష్.

- జిల్లా అధికార యంత్రాంగం స్పందించినతీరు అభినందనీయం.
- ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలు అందించాలి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**కొత్తగూడెం : ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రం స్పందించినతీరు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతవారంలో కురిసిన వర్షాలకు ద్వాంసమైన ప్రధాన, అంతర్గత రోడ్లు, కల్వర్టులు, చెరువులు యుద్ధప్రాతిపదికన పునరుద్దరించడంలో, మండల స్థాయి అధికారులను, వివిధ శాఖల జిల్లా అధికారులను అప్రమత్తం చేయడంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సఫలమయ్యారని, కొద్దిరోజుల్లోనే పరిస్థితిని యధాస్థితికి తీసుకురావడంలో కృషి చేశారన్నారు. పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామం రెండుసార్లు ముంపుకుగురై గ్రామీణ ప్రజలు జలదిగ్బంధంలో చిక్కున్న పరిస్థితిలో జిల్లా కలెక్టర్ జితేష్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం, సమన్వయంతో అధికార యంత్రాంగం పనిచేయడంవల్లే నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న జాగ్రత్తలు ప్రజలకు మేలు చేశాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో తమ సేవలను కొనసాగించాలని కూనంనేని ఆకాంక్షించారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

- "మాల మహానాడు షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు సవాళ్ల వినోద్ డిమాండ్"..



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 14:** ఎస్సీ , ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని వర్గీకరణ షాద్ నగర్ మాల మహానాడు అధ్యక్షుడు వినోద్ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.
ఈ సంధర్భంగా శనివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూబీ ఎస్సీ , ఎస్టీ ల వర్గీకరణ అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తోంది ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ఆయన అన్నారు. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల అనుబంధ కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు అన్నారు.ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నించారు. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నించారు.ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే.. ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుందని.. అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటీని మేము స్వాగతించడం లేదన్నారు. ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బీసీ, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు. కానీ మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని ప్రశ్నించారు. ఇది మాలలకు జరిగిన అన్యాయం కాదా అని అన్నారు. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉంది. కాబట్టి ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని మాల మహానాడు షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు సవాళ్ల వినోద్ రాష్ట్ర ప్రభుత్వము డిమాండ్ చేశారు....

# భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు.

- జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు.
- గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్ల ను చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు.

# కానిస్టేబుల్ పై ఎస్పీ సస్పెన్షన్ వేటు



**పెబ్బేరు సెప్టెంబర్14 (సి కే న్యూస్)**పోలీసు ప్రతిష్టను భ్రష్టు పట్టించేలా సిబ్బంది వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ (ఐపీఎస్) హెచ్చరించారు. అసభ్యకర ప్రవర్తన కలిగిన కానిస్టేబుల్ పై సస్పెన్షన్ విధిస్తూ.. ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న రాజేంద్రప్రసాద్ అనే కానిస్టేబుల్ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్నాడు.అయితే.. కొంత కాలంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యాడు. పెబ్బేరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్ కు ట్రాఫిక్ డ్యూటీ పెట్టినా కూడా నేను వెళ్ళను అని పెబ్బేరు ఎస్ఐ దగ్గర గొడవ పెట్టుకోవడం జరిగింది. ఎస్ఐ చాంబర్లో ఎస్సై దగ్గర ఉన్న ల్యాప్ టాప్ పగలగొట్టడం జరిగింది.ఈ విషయాన్ని ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.విధుల పట్ల అలసత్వం వహించడమే కాక.. ఆ ప్రాంత పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బందిపాలు చేస్తున్నాడని ఎస్పీ దృష్టికి రాగా.. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అధికారులు విచారణ జరిపి నివేదికను ఎస్పీకి పంపగా.. శనివారం అతనిపై సస్పెన్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం, ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొవడం లాంటివి జరిగి.. నిర్ధారణ అయితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.పోలీస్ సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం, ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొవడం లాంటివి జరిగి.. నిర్ధారణ అయితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.


# శ్రీగణనాతుని ఆశీస్సులు చేగుంట మండల ప్రజలపై ఉండాలి ప్రముఖ సేవకర్త అయిత పరంజ్యోతి



**చేగుంట సెప్టెంబర్ 14 (సీ కే)**చేగుంట మండల పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సీఎంఆర్ కాలనీలో, గణేశుని దర్శించుకున్న అయిత పరంజ్యోతి, అంతేకాకుండా వివిధ సంఘాల గణేశుని మండపాలను సందర్శించి ,అన్నదాన కార్యక్రమంలో, పాల్గొని,తన వంతుగా కొంత డబ్బులు విరాళంగా ఇవ్వడం జరిగింది శనివారం, ఆ వినాయకునికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలి సభ్యులు సామూహికంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం.వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని. రైతులకు అధికంగా పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని అధికంగా పంటలు పండాలని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకర్త అయిత పరంజ్యోతి, పద్మశాలి సభ్యులు మేకల చక్రపాణి, ఆరెకటిక సంఘ సభ్యులు, శ్రీను, సీఎంఆర్ కాలనీ వాసులో, రెడ్డి,వంజరి సంద్రగు రాములు, రవి,సాదు,తదితరులు,పాల్గొన్నారు,

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి...

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు...
- ఆయన ఆలోచనలే భవిష్యత్ మార్గాలకు పునాదులు
- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్14 (సి కే న్యూస్)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించిన సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన కోలాటం ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,గ్రామ నాయకులు భాస్కర్,నాగరాజు,కోటి, శ్యామ్,మండల నాయకులు సురేందర్ గౌడ్,రంజిత్ కుమార్,భాను ప్రకాష్ రెడ్డి, రవీందర్ నాయుడు,సర్వేశ్, కంచిరావుపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 20% సుంకం పెంచడం కంపెనీల లాభాలు కోసమే

- కోట్లు దండుకుంటున్న కంపెనీలు
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్




**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం కేంద్ర ప్రభుత్వం వంటనూనెలపై 20 శాతం దిగుమతి సుంకం పెంచుతూ నిర్ణయం ప్రకటించడం ఎవరు మేలు కోసం?

కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ఈ నిర్ణయం ప్రకటించడం ఎవరిని బాగు చేయడానికి ఒక్కసారి ఆలోచించండి, దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాక అన్ని రకాల నూనె గింజల ఉత్పత్తులు రైతుల దగ్గరనుంచి ఆయిల్ కంపెనీల దగ్గరికి చేరాక దిగుమతి సుంకాన్ని పెంచడం రైతుకి మేలు చేస్తున్నాం అనే సాకుతో వ్యాపార వర్గాల బాగుకోసం కాదా? ఆయిల్ పామ్ పంట సైతం పంటసీజన్ ముగిసి అన్సీజన్ స్టార్ట్ అయ్యాక సుంకం పెంచడం వల్ల లక్షల కోట్లలో ఆయిల్ కంపెనీలు లాభాలు అర్జించడానికి తప్ప రైతులకు10%మించి మేలు జరగదు,కానీ సామాన్య ప్రజలు ఈ పెరిగిన నూనె ధరలు వల్ల రైతులు లబ్ధి పొందుతారు అనుకుంటారు కానీ ప్రభుత్వాల నిజమైన ఉద్దేశ్యాలు వేరేలా ఉన్నాయి,రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యమే కేంద్ర ప్రభుత్వం కు ఉంటే ఈ నిర్ణయం జనవరి లో తీసుకుని ఉంటే రైతులకి కొంత మేరకైనా లబ్ధి జరిగేది, నిజంగా రైతులను ఆదుకోవాలి అని ప్రభుత్వానికి ఉంటే నూనె గింజల ఉత్పత్తులకు,అన్ని రకాల పంట ఉత్పతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణం గా రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధరలను నిర్ణయించి రైతులను ఆదుకోవాలి చంద్ర నరేందర్ కుమార్ అన్నారు

# ఊరికి ఉడతా భక్తి సాయం

- గ్రామస్తుల ప్రశంసలందుకుంటున్న ప్రశాంత్
- సేవామార్గంలో ముందుకెళ్తూ.. పలు కార్యక్రమాల నిర్వహణ
- కొవిడ్ సమయంలో పలువురికి నిత్యావసర వస్తువుల అందజేత
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో 'ఉచిత వైద్య శిబిరం' ఏర్పాటు
- యువతకు వాలీబాల్ కిట్ బహూకరణ.. పలు కుటుంబాలకు ఆర్థిక సాయం



**సీకే న్యూస్, ధర్మసాగర్:**ఉన్న ఊరికి సేవ చేయడమంటే కన్నతల్లికి సేవ చేయడమనే భావనతో వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్.. ఆది నుంచి ప్రజాసేవలో ముందుంటున్నారు. రెండు పదుల వయసులోనే నలుగురికి ఉపయోగపడే పనులు చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల అందజేత నుంచి మొదలుకుని సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో ఇటీవల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు వరకు తన వంతుగా పలు కార్యక్రమాలు చేపట్టారు ఆ యువకిశోరం.
తోచినంతలో.. శక్తి మేరకు ప్రశాంత్ అడుగులు ప్రపంచాన్నే గడగడలాడించి.. అతలాకుతలం చేసిన కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఊరు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రశాంత్ పటేల్ మద్దుల..నాడు పలువురికి నిత్యావసర వస్తువులను అందజేశారు. తన సొంత ఖర్చుతో సామగ్రి అందజేయడానికి ముందుకొచ్చి శభాష్ అనిపిం

# తెలుగు రాష్ట్రాల ఉద్యమాలకు సీతారాం హేచూరి తో విడదీయలేని బంధం.

కొడాలి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**తెలుగు రాష్ట్రాల పోరాటాలలో సీతారాం ఏచూరి ది కీలక పాత్ర. 2009వ సంవత్సరంలో మహాకూటమి ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి చంద్రబాబు నాయుడు కీలకంగా వ్యవహరించారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై సీతారాం ఏచూరి చంద్రబాబు నాయుడు చర్చించుకున్న సందర్భాలు అనేకం. దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించిన సీతారాం ఏచూరి తెలుగువాడు అయినందుకు ప్రతి ఒక్కరు గర్వించాలి. ఎంతో చరిత్ర గల మార్క్సిస్ట్ పార్టీకి అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలు పనిచేసిన సీతారాం ఏచూరి ఎన్నో ప్రజా సమస్యలపై రాజులేని పోరాటం నిర్వహించారు సీతారాం ఏచూరి మృతికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గం తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం

# వామపక్ష ఉద్యమానికి వేగుచుక్క సీతారాం ఏచూరి....!

రావులపల్లి రవికుమార్ సిపిఐ భద్రాచలం నియోజవర్గ నాయకులు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 14,**వామపక్ష ఉద్యమానికి సీతారాం ఏచూరి వేగుచుక్కల నిలిచారు. వామపక్ష పార్టీలతో పాటు బావ స్వరూపం కలిగిన పార్టీలను ఐక్యం చేసి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఇండియా కూటమి అసాధారణ విజయం సాధించడం లో హెచురి పాత్ర మరువలేనిది. సిపిఐఎం అఖిలభారత కార్యదర్శిగా బాధ్యతలు ఉన్న అచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఎర్రజెండాల నైక్యం చేసి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాట నిర్వహించడమే ఎచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మాలోతు సక్రు నాయక్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 13:** రాష్ట్ర పౌరసరఫరాల భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోతు సక్రు నాయక్ మఠంపల్లి మండలంలోని లాలితండా గ్రామానికి చెందిన భూక్యా రాహుల్ తండ్రి కిచ్యా కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 13000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాలోతు సక్రు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని.మరియు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,
అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు మంజూరి కై సహకారం అందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు బాలు నాయక్, లాలి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా వెంకటేష్ పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

**చేగుంట సెప్టెంబర్ 15 ( సీ కే )** మెదక్ జిల్లా ఉమ్మడి చేగుంట మండలం ప్రస్తుత మాసాయిపేట మండలం సాజు తండాకు చెందిన మాలోత్ లలిత భర్త లేట్ రాంసింగ్ వయసు 48 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయము, తేదీ 11. 09 .2024 నాడు ఉదయం 11 గంటలకు ఉపాధి హామీ డబ్బులు తీసుకుని రావడానికి అని మాసాయిపేటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ కూడా పనిచేయటం లేదు, చుట్టుపక్కల మరియు వారి బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదు అని ఆమె కూతురు అయిన జరుపుల దేవి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు.



# గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పొంగులేటి .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక కార్యక్రమం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారిని ప్రశంసించారు. గణపతి ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా రూ 5116/ రూపాయలు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ద్వారా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి గోపాల్ రావు లకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగ్ అధ్యక్షురాలు గుండు రేణుక, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీల కు నిమర్జన సమయం లో పాటించవలసిన జాగ్రత్తలు.

సత్తుపల్లి పోలీసు వారి విజ్ఞప్తి .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.సత్తుపల్లి మండల గణేష్ ఉత్సవ కమిటీల కు గణేష్ నిమజ్జన సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి సత్తుపల్లి పోలీసు వారు తెలియజేసినారు. అవి మీ విగ్రహాన్ని నిమజ్జనం చేసే రోజు సూర్యాస్తమయం లోపు విగ్రహం నిమజ్జనం చేయగలరు అని మీ విగ్రహాన్ని నిమజ్జనం ఊరేగింపు సమయం లో ఎలాంటి డి జే సౌండ్ బాక్సులు , లేజర్ లైట్స్ వినియోగించరాదు అని విగ్రహాన్ని నిమజ్జనం ఊరేగింపు సమయం లో ఎలాంటి టపాసులు బాణాసంచా కాల్చరాదు అని విగ్రహాన్ని నిమజ్జనం ఊరేగింపు సమయం లో మద్యం త్రాగి డ్యాన్సులు వేస్తూ రోడ్డు పై వాహనాలకు ఆటంకం కలిగించరాదు అని ఊరేగింపు సమయం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రతలు పాటించగలరు అని నిమజ్జనం ఊరేగింపు సమయం లో రోడ్డు పై దేవుని వాహనం ఆపి లడ్డు వేలం పాట అని రోడ్డు పై రాకపోకలకు ఆటంకం కలిగించరాదు అని పై సూచనలు పాటించకుండా ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగును అని సీఐ కిరణ్ తెలియజేశారు .


## కమ్మదనం, గంట్లవెల్లి,వినాయక మండపాలకు అన్నదాన కార్యక్రమానికి బియ్యం అందజేత

కమ్మదనం మాజీ డిప్యుటీ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి



సి కే న్యూస్ :సెప్టెంబర్ 14: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో కమ్మదనం గ్రామ సూర్యతేజ యూత్ 50 కేజీ ల బియ్యం మరియు గంట్లవెల్లి తండా వెంకటేశ్వర యూత్ వినాయక మండపానికి 25కిలోల బియ్యం అన్నదాన కార్యక్రమానికి అందించిన కమ్మదనం గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి. వినాయక మండపాల సభ్యులు అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుని చల్లని ఆశీస్సులు ఉండాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల సభ్యులు పాల్గొన్నారు..

## శ్రీ భాగ్యనగర్ కాలనీ 18 వ వార్డుకు ట్రాన్స్ఫార్మర్ శాంక్షన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




సి కే న్యూస్ :సెప్టెంబర్ 14:షాద్ నగర్ మున్సిపాలిటీలోని 18వ వార్డు శ్రీ భాగ్యనగర్ కాలనీ వాసులు అడిగిన వెంటనే ట్రాన్స్ఫార్మర్ శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగేడి పల్లి శంకర్, చందూలాల్ జమాల్పూర్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్యాంసుందర్, అడ్వకేట్ మేకల వెంకటేష్,రవికుమార్, కత్తి చంద్రశేఖర అప్ప, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాజు,భూష%శీ%,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మదర్ డైరీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

అభినందనలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 14:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గుడిపాటి మధుసూదన్ రెడ్డి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎనికైయ్యారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ, శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.గుడిపాటి మధుసూదన్ తో పాటు మిగతా డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచి ఆరుగురిని డైరెక్టర్లుగా అత్యధిక మెజార్టీ గెలిపించుకొని శనివారం రోజు నాడు ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ గారిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు,అదేవిధంగా మదర్ డైరీ చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు,డైరెక్టర్లకు,పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన ఐదు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు..ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ గౌరవ మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీ కు,ఎమ్మెల్సీలకు,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు, తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## వినాయకుని పూజలో పాల్గొన్న యువ నాయకులు భీమగొని సంతోష్ గౌడ్



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 14:గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొలనుపాకలో ఉప్పుగడ్డ వీధిలో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద యువ నాయకులు సంతోష్ గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు అంకం సంపత్,రాము,మధు, సారయ్య,సంపత్,భరత్, శ్రీకాంత్, బాలాజ్, రవి, సందీప్,ఎల్లేష్, రమేష్, కిషోర్,చందు,సూరి, అశోక్, ఎల్లేష్, వెంకటేష్, రామ్, నవీన్,నరేష్ తదితరులు ఉన్నారు..

# రిపోర్టర్ జహంగీర్ ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు యం డి.షానూర్ బాబా



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 14:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు మొహమ్మద్.జహంగీర్ సతీమణి అయిన యాస్మిన్ ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం జహంగీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ జహంగీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్,ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్ కుమార్ లు ఉన్నారు.

## 20% సుంకం పెంచడం కంపెనీల లాభాలు కోసమే

- కోట్లు దండుకుంటున్న కంపెనీలు
- తెలంగాణ రైతుసంఘ అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్

సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం కేంద్ర ప్రభుత్వం వంటనూనెలపై 20 శాతం దిగుమతి సుంకం పెంచుతూ నిర్ణయం ప్రకటించడం ఎవరు మేలు కోసం?



కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ఈ నిర్ణయం ప్రకటించడం ఎవరిని బాగు చేయడానికి ఒక్కసారి ఆలోచించండి, దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాక అన్ని రకాల నూనె గింజల ఉత్పత్తులు రైతుల దగ్గరనుంచి ఆయిల్ కంపెనీల దగ్గరికి చేరాక దిగుమతి సుంకాన్ని పెంచడం రైతుకి మేలు చేస్తున్నాం అనే సాకుతో వ్యాపార వర్గాల బాగుకోసం కాదా? ఆయిల్ పామ్ పంట సైతం పంటసీజన్ ముగిసి అన్సీజన్ స్టార్ట్ అయ్యాక సుంకం పెంచడం వల్ల లక్షల కోట్లలో ఆయిల్ కంపెనీలు లాభాలు అర్జించడానికి తప్ప రైతులకు10%మించి మేలు జరగదు,కానీ సామాన్య ప్రజలు ఈ పెరిగిన నూనె ధరలు వల్ల రైతులు లబ్ధి పొందుతారు అనుకుంటారు కానీ ప్రభుత్వాల నిజమైన ఉద్దేశ్యాలు వేరేలా ఉన్నాయి,రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యమే కేంద్ర ప్రభుత్వం కు ఉంటే ఈ నిర్ణయం జనవరి లో తీసుకుని ఉంటే రైతులకి కొంత మేరకైనా లబ్ధి జరిగేది, నిజంగా రైతులను ఆదుకోవాలి అని ప్రభుత్వానికి ఉంటే నూనె గింజల ఉత్పత్తులకు,అన్ని రకాల పంట ఉత్పతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణం గా రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధరలను నిర్ణయించి రైతులను ఆదుకోవాలి చంద్ర నరేందర్ కుమార్ అన్నారు

## సి కె న్యూస్ ఎడిటర్ ను కలుసుకున్న వలిగొండ మండలం రిపోర్టర్ బాలరాజు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 14.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. సి కె న్యూస్ ప్రెస్ రిపోర్టర్ గోలకొండ బాలరాజు.

సీకే న్యూస్ సీఈవో భూక్య ఉపేంద్ర నాయక్ వారిని మర్యాదపూర్వకంగా యాదగిరి భువనగిరి జిల్లా కేంద్రంలో కలుసుకొని శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.

## శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించండి.

- ఏసిపి రఘు.
- రూ .44 లక్షలతో గణనాథుని అలంకరణ.





సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని సత్తుపల్లి ఏసిపి రఘు అన్నారు. సత్తుపల్లి శివారులో గల ప్రసన్న గణపతి ప్రాంగణంలో జరుగుతున్న 22వ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సాంస్కృతిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రూ .44 లక్షలతో ఈ సందర్భంగా గణనాథుని అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంగణంలో దేశభక్తి, దైవభక్తి, సామాజిక విలువలతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిమజ్జనే యాత్రలు నిర్వహించాలని గణపతి మండపం నిర్వాహకులకు సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా గణపతి సచ్చిదానంద భక్త బృందం చే భగవద్గీత సంపూర్ణ పారాయణం జరిగింది. ఈ సందర్భంగా డి ఏవి స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక నృత్య ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు కోసం పూడి శ్రీనివాసరావు, గాది రెడ్డి రాంబాబు రెడ్డి, దారా ఏకాదశి మూర్తి, క్రాంతి కుమార్, రవి రాజు, నరేందర్ రెడ్డి, రాజరత్న చారి తదితరులు భక్తులకు సేవలు అందించారు.

# సీఎం రిలీఫ్ పండ్ చేక్కు అందజేసిన చందాయిపేట .తాజా మాజీ .ఉప సర్పంచ్

చేగుంట సెప్టెంబర్ 15 ( సీ కే) మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో శనివారం నాడు దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ కొండూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చేటూరి మణెమ్మ గారికి సీఎంఆర్ఎఫ్ 60,000/- రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు అవుబోతు నాగరాజు, బుడ్డ రాజు, మంగలి సాయి కుమార్ ,తుమ్మ నరసింహులు పాల్గొన్నారు.

